# ప్రశ్న:

## "క్రొత్త నిబంధన సంఘం ఎప్పుడు ఆరంభమయ్యింది?"

# జవాబు:

బైబిలు సంఘం యొక్క పుట్టుక దినం అనేక ప్రశ్నలకు జవాబులనిస్తుంది. చిన్నపిల్లల సభ్యత్వం, సబ్బాతు దినాన్ని ఘనపరచడం, ధూపం వేయడం, వాయిద్యాలు వాయించడం, బహు భార్యత్వం, బాప్తిస్మమిచ్చు యోహానును వెంబడించడం, కాళ్లు కడగడం, సిలువమీద దొంగయొక్క మాదిరిని అనుసరించడం వగైరాలు తప్పా, రైటా అనేది ఆ తేదీతో చాలావరకు సంబంధం కలిగియుంటుంది.

### సంఘమే రాజ్యమైయుంది

సంఘం యొక్క పుట్టుక దినం ఎరగడంలో, సంఘమే రాజ్యమనే వాస్తవాన్ని ఎరగడం ప్రాముఖ్యమైయుంటుంది. సంఘ సభ్యులయొక్క వెలుపలికి పిలువబడిన గుణాన్ని సూచిస్తుండగా, "రాజ్యము" అనేది సంఘముయొక్క గవర్నమెంటును సూచిస్తుంది – ఈ రెండు పదాలు ఒకే సంస్థను సూచిస్తున్నాయి. ఈ వాస్తవం క్రింది వాటిలో కన్పిస్తుంది:

1. రాజ్యము యొక్క రాజే సంఘమునకు శిరస్సైయున్నాడు (కొలస్సీ. 1:13, 18).
2. రాజ్యము యొక్క బీజమే, సంఘముయొక్క బీజమైయుంది (లూకా 8:11; 1 థెస్స. 2:13, 14).
3. రాజ్యపు తాళపు చెవులే సంఘ ద్వారం తెరవడానికి వినియోగించబడ్డాయి (మత్తయి 16:19; అపొ. 2:47 చూడు; KJV).
4. బాప్తిస్మం పాపిని రాజ్యంలో పెడుతుంది, బాప్తిస్మం పాపిని సంఘంలో పెడు తుంది (యోహాను 3:5; 1 కొరింథీ. 12:13).
5. ప్రభువు బల్ల దేవుని రాజ్యములో ఉన్నట్టు చెప్పబడింది; అదే సమయంలో, సంఘంలో ప్రభురాత్రి భోజనానికి ప్రధానమైన పాత్ర ఉంది (లూకా 22:29, 30; 1 కొరింథీ. 10:16).
6. దేవుని రాజ్యము లయము కానిది, సంఘమూ లయము కానిదే (హెబ్రీ. 12:28; ఎఫెసీ. 3:20, 21).

**రానున్న సంఘము**

(యూదులచే "పెంతెకొస్తు దినమని" పిలువబడే) ఒకానొక ఆదివారంవరకు అంటే, క్రీ.శ. 30లో, ప్రభువైన యేసు ఆరోహణమైన పది దినాలవరకు, సంఘము లేక రాజ్యము భవిష్యత్తులో ఉంది. సంఘటన పూరితమైన ఆ ప్రభువు దినానికి ముందు, రాజ్యమును గూర్చి, సంఘమును గూర్చిన ఉల్లేఖనాలు ముందుకు చూపుతూ ఉన్నాయి (40వ పేజీలోని పటాన్ని చూడు).

**వికలాంగముగల సంఘం కాదు**

ప్రభువైన యేసు ఆరోహణం తరువాత రమారమి పది దినాలకు ఒకానొక ఆదివారానికి ముందు సంఘం యొక్క జన్మదినం అయ్యున్నట్టయితే, అది వికలాంగంతో కూడిన, పనికిమాలిన సంఘం అయ్యుండేదే. ఇది నిజమే. ఎందుకంటే, సంఘము నిర్దిష్టమై ఆ ప్రభువు దినానికి ముందైయున్నట్టయితే:

1. అది యూదులతో కూడింది మాత్రమే (మత్తయి 10:5, 6; క్రైస్తవుడైన తొలి అన్యజనుడు అపొ. 10)
2. ఆత్మ లేనిదైయుండేదే (యోహాను 7:39)
3. రక్తం లేనిదైయుండేదే (అపొ. 20:28)
4. శిరస్సు లేనిదైయుండేదే (ఎఫెసీ. 1:22, 23; 5:23)
5. క్రీస్తు లేనిదై యుండేదే (మత్తయి 16:16-20)
6. శక్తిలేనిదై, ఏమి చేయలేని సంఘంగా ఉండేదే (లూకా 24:49; అపొ 1:4 చూడు).

**ఉనికిలోని సంఘం**

పెంతెకొస్తు అని పిలువబడే ఆ ప్రాముఖ్యమైన వారంలో తొలి దినం తరువాత, సంఘాన్ని గూర్చి చెప్పే ఉల్లేఖనాలు వెనుకకు చూపుతాయి. (40వ పేజీలోని చార్టు చూడు.) క్రీ.శ. 30, పెంతెకొస్తు దినం యొక్క ముందు వెనుకలను ఉల్లేఖనాలు కేంద్రీకరించాయి.

## ప్రారంభ సమయం యొక్క ప్రాముఖ్యత

క్రీ.శ. 30లో, పెంతెకొస్తు దినాన శక్తి యొక్క రాకతో (మార్కు 9:1; లూకా 24:49) రాజ్యము లేక సంఘము "ఆరంభమైనదని" లేఖనాలు స్పష్టంగా గుర్తిస్తున్నాయి (లూకా 24:47; అపొ. 11:15). సంఘపు జన్మ దినాన్ని గూర్చి యింత ప్రత్యేకమైన పరిస్థితి ఉంది అనడంలో, ఈ దినానికి ముందు ప్రభువైన యేసు యొక్క సందేశం దీనికి వర్తించదని దాని అర్థం కాదు. దానికి భిన్నంగా, దాదాపు ఆయన చెప్పినదంతయు ఎదురు చూచే తన రాజ్యాన్ని లేక సంఘాన్ని గూర్చినదై, ఆ మహిమాయుక్తమైన సంస్థయొక్క సభ్యులనుగా ఆయన తన శిష్యులను సిద్ధపరచారు. కొండమీద ప్రసంగంలో ఆయన సూత్రాలు (మత్తయి 5-7), అభ్యంతరాలు కలిగించే వారిపట్ల జరిగే వైఖరి ఎలా ఉండాలి (మత్తయి 18:15-17),

వివాహము, విడాకులు అనేదాని విషయాలు (మత్తయి 19:3–9) యిందులో చేర్చబడ్డాయి (మత్తయి 28:20). ఆయన ఏ సంగతులు ఆజ్ఞాపించారో వాటినన్నిటిని గైకొనవలసిందే.

ఏదియెలాగున్నా, ప్రభువైన యేసు జీవితంలో భాగమైయున్నవి క్రైస్తవ్యంలో చేర్చబడకూడదు, ఉదాహరణకు, యూదులు పస్కాపండుగ (మత్తయి 26:18), సబ్బాతు ఆచరణ, వగైరాలు (లూకా 4:16). ప్రత్యేకమైన పరిస్థితులకు యివ్వబడిన ఉపదేశాలు అంటే సంచినిగాని లేక చెప్పులు తీసికొని పోకూడదనే విషయాల వంటివి (లూకా 10:4), యూదులకు మాత్రమే ప్రకటించాలనేది (మత్తయి 10:5, 6), యేసే క్రీస్తని ఎవరికీ చెప్పకూడదు అనేవి – యిందులో భాగమైయుండకూడదు (మత్తయి 16:20).

అలాగే, ప్రభువైన యేసు తన శిష్యుల పాదాలను కడగడం సంఘ చట్టమైయుండడానికి ఎన్నడూ ఉద్దేశింపబడలేదు. అది సంఘం స్థాపింపబడక ముందుగాని (ఆది. 18:4; లూకా 7:44), ఆ తరువాత గాని (1 తిమోతి 5:10), కాళ్లు కడగడమనేది యింట జరిగే ఆతిథ్యానికి సంబంధించిన అలవాటుగా ఉండేది. అది ఎన్నడు చర్చ్ అధికార శాసనం కాదు.

ప్రభువైన యేసు యొక్క ఆరంభ దినాలలో, తాను కోరుకున్న ఏ విధానంలోనైనా పాపాలు క్షమించే అధికారాన్ని కలిగియున్నాడు (మార్కు 2:10). సిలువ మీద దొంగ బాప్తిస్మం పొందకుండగనే రక్షింపబడియుంటాడు, ఆ దొంగకు ఓదార్పు మాటలను పలికిన ఆ ప్రభువే జనులందరు బాప్తిస్మం పొందాలని తరువాత ఆజ్ఞాపించారు (మార్కు 16:15, 16). పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మం పొందాలని ప్రజలందరికి నియమింపబడిన చట్టం సంఘము యొక్క జన్మ దినాన జనులందరికి తొలిసారిగా ప్రకటింపబడింది. జ్ఞానియైన ఎవడూ రక్షింపబడడానికి సంఘంయొక్క జన్మ దినానికి ముందు చూడడు. అతడు అలా చేసినట్లయితే, సిలువ మీదనున్న దొంగయొక్క మాదిరినే అనుసరించాలో లేదా హేబెలు యొక్క జంతు బలినే అనుసరించాలో తెలియక ఉంటాడు. తన జీవితంపై తగిన ప్రతిఫలం ఉండేలా పెంతెకొస్తు దినాన బలముతో ప్రారంభమైన సంఘమును గూర్చిన నిర్మలమైన బోధను అతడు అనుసరించినట్లయితే, రక్షింపబడడానికి తానేమి చేయాలో ఖచ్చితంగా ఎరిగినవాడైయుంటాడు. పెంతెకొస్తు దినాన, దేవుని వాక్యాన్ని సంతోషముతో అంగీకరించినవారు, పెంతెకొస్తు దినానికి ముందు సిలువపై దొంగకు ఏమి జరిగియుండియుండవచ్చునో దానికొరకు, దాన్ని తృణీకరించలేదు. కాని, వారు మారుమనస్సు పొంది, బాప్తిస్మం పొందారు (అపొ. 2:41).

నేడు సంఘం అనే పేరుతో శిశు బాప్తిస్మం విస్తరించడానికి కారణాల్లో ఒకటి ఏమంటే – క్రొత్త నిబంధన సంఘం యొక్క జన్మ దినపు ప్రాముఖ్యతను అంగీకరించక పోవడమే. శిశువుల సభ్యత్వం పాత నిబంధనలో ఇశ్రాయేలీయుల మధ్యను, ప్రభువైన యేసు జీవిత కాలంలోను నిజమైయుండగా, క్రీస్తు స్థాపించడానికి వచ్చిన సంఘంలో ప్రధానమైన సూత్రమేమంటే – ప్రతి సభ్యుడు "ప్రభువును ఎరిగినవాడైయుండాలి" (హెబ్రీ. 8:11). ఈ విధంగా, సంఘం యొక్క జన్మ దినాన ప్రసంగింపబడిన వాక్యాన్ని అంగీకరించడానికి సరిపోయినంత వయస్సు గలవారే బాప్తిస్మం పొందారు.

పెంతెకొస్తు దినానికి ముందు ధూపం వేయడం, వాయిద్యాలు వాయించడం

ఆరాధనలో వినియోగించబడ్డాయి, అయితే బంధించడానికి, విడిచిపెట్టడానికి క్రీస్తు ప్రభువుయొక్క అధికారముగల అపొస్తలులు (మత్తయి 18:18), ఈ రెండింటిని ఆరాధనలో లేకుండా చేశారు. వాస్తవం ఎంత స్పష్టంగా ఉన్నా, కొందరు పాత నిబంధన ఆరాధనకు వెళ్లి, పెంతెకొస్తు దినానికి ముందున్న ధూపం వేయడం, వాయిద్యాలు వాయించడం అనే వాటిని దిగుమతి చేసికొంటారు. కొందరు ధూపం వేయడాన్ని తృణీకరిస్తారు గాని, వాయిద్యాలను మాత్రం వారు ఉంచుకుంటారు. క్రీ.శ. 30, పెంతెకొస్తు దినాన సంఘ ప్రారంభం యొక్క ప్రాముఖ్యతను ఒకడు గుర్తించగలిగినట్లయితే, అనుకోకుండగనే ఆ సమస్యలు తీరిపోతాయి.

కొందరు బాప్తిస్మమిచ్చు యోహానుయొక్క గొప్ప పనియొద్దకు వెళ్ళి, అతన్ని వెంబడించ డానికి ప్రయత్నిస్తారు. యోహాను ఎంతటి గొప్పవాడైనా అతని పని ప్రాథమికమైనదే (లూకా 1:17; యోహాను 1:15). యోహాను శిరచ్ఛేదనం చేయబడిన తరువాతనే క్రొత్త నిబంధన సంఘం ప్రారంభమయ్యింది. గనుక, జ్ఞానియైన ప్రతివాదును, దేవుని వాక్యాన్ని సరిగా విభజించి, సంఘ జన్మకు ముందు ఏమి జరిగింది, జన్మ తరువాత ఏమి జరుగుతోందో ఆ వ్యత్యాసాన్ని గమనిస్తాడు.

అదే విధంగా, జ్ఞానంగలవాడు, ఉదాహరణకు, పాత నిబంధన సబ్బాతును గూర్చి ఆలోచించినప్పుడు “నేను దానిని బైబిలులో కనుగొన్నాను” అంటూ గుడ్డిగా దానిని వెంబడించక, బైబిల్లో అతడు దానిని ఎక్కడ కనుగొంటున్నాడో జాగ్రత్తగా గమనించాలి. పెంతెకొస్తు దినం తరువాత దేవుని సంఘం దానిని అంగీకరించినట్లయితే, అతడు కూడా దానిని అనుసరిస్తాడు. ఒకప్పుడు దేవుడు దానిని ఆచరించవలెనని ఆజ్ఞాపించినా పెంతెకొస్తు దినం తరువాత సంఘపు కార్యక్రమంలో అది భాగమైయుండలేదు గనుక (1 కొరింథీ. 7:11; కొలస్సీ. 2:14-17), (పూర్వపు ఆజ్ఞను వెంబడింపక) సంఘం యొక్క మాదిరినే అతడు అనుసరిస్తాడు. తన చర్చలకు మార్గదర్శిగా క్రైస్తవ్యం యొక్క ప్రారంభాన్ని ప్రాముఖ్యంగా ఎంచుతూ ఉంటాడు.

## ముగింపు

క్రొత్త నిబంధన సంఘము ఎప్పుడు ఆరంభమయ్యిందో ఒకడు ఖచ్చితంగా ఎరిగి యుంటే, తబ్బిబ్బుచేసే అనేక రకములైన మత సంబంధ సమస్యలు అనుకోకుండగనే తీరిపోతాయి. సత్య వాక్యాన్ని సరిగా విభజించగలగడానికి యిదియే ప్రాముఖ్యమైన తాళపు చెవి (2 తిమోతి 2:15).

---

సూచనలు

[1]అంగీకరించిన (డేట్) తేదీ మీద ఆధారపడి, క్రీస్తు జన్మ యొక్క తేదీ మారుతూ ఉంటుంది. పేజీ 35లో సూచనలు చూడు.

## సంఘం ఎప్పుడు ప్రారంభమయ్యింది?

**600 క్రీ. పూ.** — దానియేలు 2:44:
"రాజ్యమును" గూర్చిన దానియేలు ప్రవచనాలు

**క్రీ.శ. 27** — మార్కు 1:15:
రాజ్యము "సమీపమైయున్నదని" యోహాను ప్రకటించాడు

**క్రీ.శ. 28** — మత్తయి 6:10:
"నీ రాజ్యము వచ్చును గాక" అని ప్రభువు నేర్పారు

**క్రీ.శ. 29** — మత్తయి 16:18; మార్కు 9:1:
తన సంఘమును కట్టుదునని ప్రభువు వాగ్దానం చేశారు
శ్రోతలు కొందరు రాజ్యాన్ని చూడ బ్రతుకుతారు

**క్రీ.శ. 30**

అపొ. 1:8:
వేచియుండుడని పునరుత్థానుడైన ప్రభువు అపొస్తలులకు చెప్పారు

అపొ. 2:1–41:
**పెంతెకొస్తు దినం**

అపొ. 2:47:
"వారితో" మార్పుపొందినవారు చేర్చబడ్డారు
("సంఘమును"; KJV)

**క్రీ.శ. 40** — అపొ. 8:1–4:
సంఘము హింసింపబడింది

**క్రీ.శ. 45** — అపొ. 14:23:
ప్రతి సంఘంలో పెద్దలు నియమించబడ్డారు

**క్రీ.శ. 65** — 1 తిమోతి 3:15:
స్థిరపరచబడిన సంఘము

**క్రీ.శ. 96** — ప్రకటన 1:5, 6; 2:1:
స్థిరపరచబడిన స్థానిక సంఘాలు

సంఘంయొక్క ప్రారంభం వైపుకు లేఖన భాగాలు సూచిస్తున్నాయి ——→ | ←—— సంఘం యొక్క ప్రారంభానికి లేఖనాలు వెనుక వైపుకు సూచిస్తున్నాయి